

బాన్సువాడ మండలంలోని కొల్లూర్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ట్రాన్స్‌కో అండ్ జెన్‌కో సీఎండీ దేవుని పల్లి ప్రభాకర్ రావు, టీఎస్ ఎన్‌డీపీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్ రావు గురువారం బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభాపతిని సీఎండీలు శాలువాతో సన్మానించారు. వారి వెంట బాన్సువాడ ట్రాన్స్‌కో డీఈ కామేశ్వర్ రావు, ఏడీ శ్రీనివాస్, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

–బాన్సువాడ, అక్టోబర్ 5

# ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలి

**కలెక్టర్ జితేశ్ వీ పాటిల్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, అక్టోబర్ 5 : రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసే విధంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుచేసిన రైతుల క్షేత్రాన్ని ఇతర రైతులు సందర్శించేలా చూడాలన్నారు.ఎకరానికి 50 మొక్కలు ఉండేలా నాటుకోవాలని చెప్పారు. వరి, మక్కజొన్న, పత్తి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో 8,100 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి విజయ భాస్కర్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## సదరం ధ్రువ పత్రాల పంపిణీ

దోమకొండ, అక్టోబర్ 5: ప్రమాదవశాత్తు గాయపడి, పింఛన్ పొందడానికి అర్హులైన నలుగురికి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గండ్రమధుసూదన్‌రావు సదరం ధ్రువపత్రాలను గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గసభ్యుడు శంకర్‌రెడ్డి, లింగుపల్లి సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ కడారి రమేశ్, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, పార్టీ మండలప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, రాజనర్సు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మాచారెడ్డి,అక్టోబర్ 5 : పాల్వంచ మర్రి మండలకేంద్రంలోని ఆర్ఆర్ టాలెంట్ పాఠశాల విద్యార్థిని సన్నిక రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ నరేందర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా గన్నారంలో జరిగిన అండర్–14 విభాగం వాలీబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

దోమకొండ, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని పోస్టాఫీసు వద్ద గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆల్ ఇండియా గ్రామీణడాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు ఒకరోజు సమ్మె చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. పని సమయాన్ని పెంచి అన్ని ప్రయోజనాలను అమలు చేయాలన్నారు. ఐబీపీఎస్ మేళా రూపంలో టార్గెట్లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో జీడీఎస్ సిబ్బంది సత్యనా రాయణ, నారాగౌడ్, శ్రీలత, శృతి, రశ్మిత, నితీష, రాకేశ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కేసీఆర్ కృషి

- ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా చీరలు
- పలు మండలాల్లో పంపిణీ చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు
- వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మహిళలు



నస్రుల్లాబాద్ మండలం సంగెం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ విఠల్, నాయకులు



మాచారెడ్డిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

దోమకొండ, అక్టోబర్ 5: మహిళా సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని స్థానిక ప్రజాప్రతినిధులు అన్నారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలను అందిస్తున్నారని తెలిపారు. గురువారం జిల్లాలోని పలు మండలాల్లో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కానుగంటి శారద మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్ నల్లపు అంజలి, సింగిల్‌విండో చైర్మన్ నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

**నస్రుల్లాబాద్ మండలంలో..**

నస్రుల్లాబాద్, అక్టోబర్ 5: మండలంలోని సంగెం, హాజీపూర్ గ్రామాల్లో ఎంపీపీ పాల్త్య విఠల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్‌తో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. దుర్కి గ్రామంలో సర్పంచ్ శ్యామల చీరలను పంపిణీ చేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశారు.

**భిక్కనూరు మండలంలో..**

భిక్కనూరు, అక్టోబర్ 5: మండలంలోని కంచర్ల గ్రామంలో మహిళలకు స్థానిక ప్రజాప్రతినిధులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**మాచారెడ్డి మండలంలో..**

మాచారెడ్డి,అక్టోబర్ 5 : మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బీబీపేట్ మండలంలో..**

బీబీపేట్, అక్టోబర్ 5: బీబీపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కేంద్రంతో పాటు మాందాపూర్, జనగామ, యాడారం, శివారు రాంరెడ్డిపల్లి, ఉప్పర్‌పల్లి, శేరీ బీబీపేట తదితర గ్రామాలకు చెందిన వారికి గురువారం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీబీపేటలో 250 బతుకమ్మ చీరలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ తెలిపారు.



బీబీపేట్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ బాలమణి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీలు



భిక్కనూరు మండలం కంచర్లలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ శారద

# యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



కొల్లూరులో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 5: మండలంలోని కొల్లూరు గ్రామంలో ప్రభుత్వం అందజేసిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎంపీపీ దొడ్ల నీరజారెడ్డి, వైస్ ఎంపీపీ హరిసింగ్‌తో కలిసి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి యువకులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్నదని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, సర్పంచులు తుకారాం, జిన్న రఘురామయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**దోమకొండలో..**

దోమకొండ, అక్టోబర్ 5: దోమకొండ మండల కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులకు జడ్పీటీసీ తిర్మల్ గౌడ్ గురువారం క్రీడాపరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడాపరికరాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ శారద, వైస్‌ఎంపీపీ బాపురెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నాగరాజురెడ్డి, సర్పంచ్ నల్లపు అంజలి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గండ్రమధుసూదన్ రావు, ఎంపీడీవో చిన్నారెడ్డి పాల్గొన్నారు.

**భిక్కనూరులో..**

భిక్కనూరు, అక్టోబర్ 5: భిక్కనూరులో క్రీడా కిట్లను ఎంపీపీ గాల్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులకు అందజేశారు. జడ్పీటీసీ పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాంచంద్రం పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 5: బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న శేఖర్, దడ్గి రాము, నందులాల్ ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సాధించడంపై ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను అభినందించారు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దీక్షిత్ వెంకట్‌రావు, రాథోడ్ కృష్ణ, బాల్‌రాజు, చిరంజీవి, వెంకట్‌రెడ్డి, పద్మ, శ్రీదేవి, జలీల్ హైమద్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, అక్టోబర్ 5 : అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ ఈ శ్రమ్ పోర్టల్‌లోపేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయినా, అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నదని కార్మికశాఖ సహాయ కమిషనర్ సురేందర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 2022 మార్చి 31 వరకు ఈ–శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకొని చనిపోయిన కార్మికుల నామినీలకు రూ. 2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికుడికి రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా అందించనున్నదని పేర్కొన్నారు. ఎక్స్‌గ్రేషియా కోసం కలెక్టరేట్‌లోని సహాయలేబర్ కమిషనర్‌కు 2024 ఫిబ్రవరి 23లోపు దరఖాస్తుల చేసుకోవాలని సూచించా రు. దరఖాస్తుతోపాటు మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్, ఈశ్రమ్ కార్డు, ఎఫ్ఐఆర్, పంచనామా పోస్టుమార్టం రిపోర్టు, నామినీ బ్యాంకు వివరాలు సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలో సంప్రదించాలన్నారు.

## దూరవిద్యలో ప్రవేశాల గడువు పొడిగింపు

కామారెడ్డి, అక్టోబర్ 5 : డా.బీఆర్.అంబేద్కర్ దూర విద్యలో డిగ్రీ బీఏ, బీఎస్సీ, బీకాం మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గడువు ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల సమన్వయకర్త రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్,ఓపెన్ ఇంటర్ , పాలిటెక్నిక్ రెండు సంవత్సరాలు పాస్, ఇతర డిప్లొమా,10+2 పాసైన వారు అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ రెండు, మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ నెల 20 వ తేదీ లోపు ఫీజు చెల్లించాలని సూచించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

భిక్కనూరు,అక్టోబర్ 5: ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీపీ గాల్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా.. అధికారులు స్పందించి పరిష్కరిస్తామని అన్నారు. భిక్కనూరు , సిద్ధరామేశ్వర్ నగర్, తిప్పాపూర్ గ్రామాల్లో విద్యుత్, మిషన్‌భగీరథ తాగునీటి సమస్యలను సర్పంచులు అధికారులకు వివరించారు. జడ్పీటీసీ పద్మ, ఏఎంసీ చైర్మన్ హన్మంతురెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, అధికారులు పాల్గొన్నారు.